batukammanews.com TEL/2019/78873
# బతుకమ్మ
తాజా వార్తల సద్దిమూట
12 అక్టోబర్ 2026
సోమవారం

## ఘనంగా దేవి నవరాత్రి ఉత్సవాలు

మండలంలోని నర్సాపూర్ గ్రామంలో దేవి నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. మహిళలు భక్తిశ్రద్ధలతో బోనాలు ఎత్తుకొని అమ్మవారికి సమర్పించారు.

– కమ్మర్‌పల్లి,బతుకమ్మ

2 లో



# ఔరాద్ పోలీస్‌ల అదుపులో..

# ఫేక్ కరెన్సీ ముఠా..!

### మహారాష్ట్ర నుంచి ఇందూర్ నకిలీ నోట్లు..

### కన్నడ పోలీసులకు చిక్కిన వినాయక నగర్ వాసి ఆధ్వర్యంలో నలుగురు ముఠా




నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలో ఫేక్ కరెన్సీ ముఠా లు దొంగ నోట్ల చలామణి లో బిజీగా ఉన్నాయి. గత వారం మహారాష్ట్రబి తెలంగాణ సరిహద్దు లోని కర్ణాటక లోని ఔరాద్ పట్టణంలో నలుగురు సభ్యులు గల ముఠా అక్కడి పోలీసులకు చిక్కింది. నిజామాబాద్ వినాయక్ నగర్ కు చెందిన ఒక వ్యక్తి ఆధ్వర్యంలో గౌతమ్ నగర్ కు చెందిన ముగ్గురు యువకులు మహారాష్ట్ర నుంచి నకిలీ నోట్లు నిజామాబాద్ కు తరలిస్తు కర్ణాటక పోలీసుల కు దొరికిపోయారు .రెండు కార్ లలో అక్కడి పోలీసులకు చిక్కిన విషయం వెలుగు చూసింది. వారు ఎవరి నుంచి దొంగ నోట్లను సేకరించారు. ఎక్కడికి తరలిస్తున్నారు..ఎ ప్రాంతాల్లో చలామణి చేస్తున్నారు అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. నిజామాబాద్ నగరంలోని ఐదవ టౌన్ పోలీసులు కొన్ని రోజుల క్రితం నాగారం కు చెందిన ప్రధాన సూత్రధారి ఆధ్వర్యంలో ఒక ముఠా ను పట్టుకున్నారు. వారి వద్ద జాలీ నోట్స్ స్వాధీనం చేసుకున్నారు. వారిని అరెస్టు చేసి జైలుకు పంపిన తరువాత మరో ముఠా కర్ణాటక పోలీసుల కు చిక్కడం కలకలం రేపింది. నిజామాబాద్ జిల్లాలో అడపాదడపా ఫేక్ కరెన్సీ వెలుగు చూస్తున్నాయి. దానితో కొందరు నకిలీ నోట్లు చలామణి చేస్తున్న విషయం వాస్తవమేనని రూడి అవుతుంది.కొన్ని నెలల క్రితం గాంధారిలో జాతరలో నకిలీ నోట్లు వెలుగు చూశాయి .అందులో కొందరిని పోలీసులు అరెస్టు చేశారు. బాన్సువాడ నియోజకవర్గంలో ఒక సర్పంచి అభ్యర్థి ఎన్నికల్లో గెలువడానికి నకిలీ నోట్లు పశీచిన విషయం ఫలితాల తర్వాత వెలుగు చూసింది.

– నిజామాబాద్ క్రైమ్, బతుకమ్మ

### యాసంగిలో రెండవ పంట

## వేయొద్దు



- నీటిని,విద్యుత్‌ను పొదుపుగా వాడుకునే విధంగా ప్రజల్లో అవగాహన కల్పించాలి
- పంటలు వేయకుండా చూడాల్సిన బాధ్యత అధికారులదే...
- ప్రభుత్వ రాష్ట్రముఖ్య సలహాదారులు బోధన్ శాసన సభ్యులు సుదర్శన్ రెడ్డి

2 లో

### షబ్బీర్ అలీని కలిసిన

## శివారు కాలనీవాసులు

**ఫారెస్టు అధికారుల నోటీసులతో వేధిస్తున్నారని వినతి స్పందించి డిఎఫ్ఓ మాట్లాడిన షబ్బీర్ అలీ**



నిజామాబాద్ నగరంలో 11వ డివిజన్ బహుజన కాలనీ, విష్ణు నగర్, దొడ్డి కొమురయ్య కాలనీ ప్రజలకు అటవీశాఖ

– ఇందూర్, బతుకమ్మ

మిగితా..2 లో



2 లో

### ప్రభుత్వ పథకాలు పొందేందుకు

## దరఖాస్తు చేసుకోవాలి

**తెలంగాణ సిక్కు సొసైటీ ఆరోగ్య శిబిరంలో ఎమ్మెల్యే ధన్ పాల్**

### 19 ట్రాన్స్ ఫార్మర్ల దొంగతనం కేసులో

## నిందితుడి అరెస్టు



2 లో

కామారెడ్డి, మెదక్ జిల్లాలో రైతులకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్న ట్రాన్స్ ఫార్మర్ దొంగలను కామారెడ్డి పోలీసులు అరెస్టు చేశారు. రెండు రోజుల వ్యవధిలో బావభామ్మార్థిలను అరెస్టు చేసి కటకటాలకు పంపారు.

– బిచ్కుంద, బతుకమ్మ

## గాంధారి ఎస్‌బిఐ ఏటీఎంలో చోరి

### నైటిలో వచ్చి దొంగతనం






కామారెడ్డి జిల్లాలో దొంగలు కొత్త తరహాలో ఏటీఎంను దోచేశారు. కారులో వచ్చి చోరికి పాల్పడిన సంఘటన గాంధారి మండల కేంద్రంలోని ఎస్ బిఐ ఏటీఎంలో జరిగింది. ఆదివారం తెల్లవారుజామున నైటిపై (పురుషులు) ఏటీఎంలోకి ప్రవేశించి చోరికి పాల్పడ్డారు. గ్యాస్ కట్టర్‌తో ఏటీఎంను ధ్వంసం చేసి అందులో ఉన్న నగదు ఎత్తుకెళ్లారు.

2 లో

– గాంధారి , బతుకమ్మ

# యాసంగిలో రెండవ పంట వేయొద్దు

నిజామాబాద్ , బతుకమ్మ : తెలంగాణ రాష్ట్రంలో ఎల్‌నీనో ప్రభావం తీవ్రంగా వుండడం వల్ల వర్షాభావ పరిస్థితుల కారణంగా రాష్ట్రంలో వున్న ప్రధాన ప్రాజెక్టులు, రిజర్వాయర్లు, చెరువులు, కుంటల్లో కావల్సినంత నీరు నిల్వలు లేక పోవడం వల్ల భూగర్భ జలాలు అడుగంటి పోయాయని రాష్ట్ర ముఖ్య సలహాదారులు బోధన్ శాసన సభ్యులు సుదర్శన్ రెడ్డి తెలిపారు. దీనిపై అవసరమైన కార్యచరణ అమలు చేయడానికి ముఖ్యంగా పంటలు తాగునీరు, విద్యుత్ వంటి కీలక సమస్యలపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా రాష్ట్ర ఛీఫ్ సెక్రటరీతో పాటు వివిధ శాఖల ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారని రాష్ట్ర ముఖ్య సలహాదారులు బోధన్ శాసన సభ్యులు సుదర్శన్ రెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలో ముఖ్యంగా సింగూరు ప్రాజెక్టు కేవలం తాగు నీరు కోసమే ఉపయోగ పడుతుందన్నారు. అలాగే నిజాంసాగర్??శ్రీరాంసాగర్ ప్రాజెక్టులో ఆశించిన స్థాయిలో విద్యుత్ ఉత్పత్తి లేక పోవడం వల్ల రైతులు, ప్రజలు విద్యుత్‌ను సాగునీరు, తాగు నీరును పొదుపుగా వాడుకోవాలని సూచించారు. సింగూరు ప్రాజెక్టు నుండి డిసెంబర్ 2026 వరకే నీరు అందుబాటులో వున్నాయి. సింగూరు ప్రాజెక్టు క్రింద ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా ప్రణాళికలు రూపొందించుకోవాలని అధికారులను ఆదేశించారు. నిజామాబాద్ జిల్లాలోని ప్రజలకు ఎలాంటి తాగునీటి ఇబ్బంది లేకుండా తగిన చర్యలు తీసుకుంటామని సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. ఎక్కడ కూడా నీటి సరఫరాలో లీకేజీలు లేకుండా నీరు వృదా కాకుండా అధికారులు వాటిని అరికట్టే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు పొదుపుగా వాడుకోవాలని చెప్పారు. ఎల్‌నీనోతో రాష్ట్రంలో తీవ్రమైన సంక్షోభం నెలకొందని ఈ ధృష్ట్యా ఈ రబీ సీజన్లో ఎలాంటి పంటలు వేయవద్దని రైతులకు విజ్ఞప్తి చేశారు. ఎల్‌నీనో పరిస్థితుల కారణంగా రాష్ట్రంలో తాగడానికి నీరు దొరకడం లేదు కొందామన్న విద్యుత్ దొరకడం లేదు ఇలాంటి పరిస్థితుల్లో పంటలు వేస్తే పరిస్థితులు మరి దారుణంగా వుండే ప్రమాదం ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి గ్రామంలో అధికారులు ముఖ్యంగా సాగునీటి శాఖ, వ్యవసాయ శాఖ, విద్యుత్ శాఖ, ఎంపిడీవోలు,ఎంఆర్‌ఒలు రైతులను, ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కమిటీలు వేస్తూ గ్రామ పంచాయతీల ద్వారా దండోరా వేయించి అవగాహన కల్పించాలని సుదర్శన్ రెడ్డి కోరారు. ప్రాజెక్టులలో నీరు లేకపోవడంతో విద్యుత్ ఉత్పత్తి తగ్గిపోయింది. ప్రస్తుతం పూర్తిగా సోలార్ విద్యుత్ ఉత్పత్తినే వాడుతున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎల్‌నీనో ప్రభావాన్ని గుర్తించిన రైతులు ప్రజలు పంటలు వేయకుండా సాగునీరు, తాగునీరు పొదుపుగా వాడుకునేందుకు ప్రభుత్వానికి అధికార యంత్రాంగానికి సహకరించాలని సుదర్శన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు

# షబ్బీర్ అలీని కలిసిన శివారు కాలనీవాసులు

అధికారులు జారీ చేసిన నోటీసుల గురించి ప్రభుత్వ సలహాదారులు మహ్మద్ షబ్బీర్ అలీకి కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మల్యాల గోవర్ధన్ వివరించారు.ఆదివారం నగరంలోని ఆర్అండ్ బి గెస్ట్ హౌజ్ లో షబ్బీర్ అలీని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారులు ప్రజల సమస్యలు విని జిల్లా అటవీ శాఖ అధికారికి ఫోన్ లో మాట్లాడారు.జిల్లా కలెక్టర్ నేతృత్వంలో అటవీ భూమి సమస్యపై జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేసి శాశ్వత పరిష్కారం తెలియజేద్దామన్నారు. అప్పటివరకు పేదల ఇండ్ల జోలికి వెళ్ళద్దని అధికారులను ఆదేశించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే ప్రజా సంక్షేమం తో కూడిన పాలన అందించే ప్రభుత్వమని ఆనాడు డిఎస్ నేతృత్వంలో నిరుపేదలకు ఇండ్ల పట్టాలు, ఇండ్ల స్థలాలు అందజేసి, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి కృషి చేశారని గుర్తు చేసుకున్నారు, ప్రజల సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మహ్మద్ షబ్బీర్ అలీకి కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నరాల రత్నాకర్, కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు కరీం, అమర్ సింగ్, అన్వర్, షాహనాజ్, మనోహర్, బహుజన కాలనీ, విష్ణు నగర్, దొడ్డి కొమురయ్య నగర్ కాలనీ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మోడి 25 సంవత్సరాల పదవి కాలంపై రాష్ట్ర బీజేపీ తీర్మాణం



హైదరాబాద్, బతుకమ్మ : ప్రభుత్వ అధినేతగా మోడి 25 సంవత్సరాల నాయకత్వాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కమిటీ శుభాకాంక్షలు తెలుపుతూ ధన్యవాదాల తీర్మాణాన్ని ఆమోదించింది. ఆదివారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు అధ్యక్షతన పార్టీ ఎంపీ, ఎమ్మెల్యే,?మాజీ ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. అలాగే పార్టీ భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర బొగ్గు,గనుల శాఖ మంత్రివర్యులు కిషన్ రెడ్డి, పార్టీ రాష్ట్ర వ్యవహారాల సహ – ఇంచార్జ్ అభయ్ పాటిల్, పార్టీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి, పార్టీ సంస్థాగత ప్రధాన కార్యదర్శి మధుకర్, ?ఎంపీలు డికె అరుణ, డాక్టర్ కె లక్ష్మణ్, ఈటెల రాజేందర్, కొండ



విశ్వేశ్వర్ రెడ్డి, అర్వింద్ ధర్మపురి, ఎమ్మెల్యే పాల్వాయి హరీష్, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, మాజీ మంత్రులు, మాజీ ఎంపీలు, ?మాజీ ఎమ్మెల్యేలు తదితరులు పాల్గొన్నారు.

# 19 ట్రాన్స్ ఫార్మర్ల దొంగతనం కేసులో నిందితుడి అరెస్టు



బామ్మర్ది 53 ట్రాన్స్ ఫార్మర్ కాపర్ కాయిల్స్ చోరి కేసులో నిందితుడు కాగా, బావ 19 కేసులో నిందితుడని పోలీసులు నిర్ధారించారు. కామారెడ్డి జిల్లా, బిచ్కుంద పోలీస్ స్టేషన్ పరిధిలోని గోపన్‌పల్లి శివారులోని ప్రభుత్వ ఐటీఐ కాలేజ్ ఆవరణలో గల ట్రాన్స్ ఫార్మర్‌ను గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేసి, రాగి తీగలు దొంగిలించినట్లు విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ సోలేటి పవన్ కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు బిచ్కుంద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడం జరిగిందని బిచ్కుంద సిఐ రవికుమార్ తెలిపారు. జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు బాన్సువాడ ఎస్డీఓపీ విఠల రెడ్డి పర్యవేక్షణలో బిచ్కుంద సీఐ రవి కుమార్, సీసీఎస్ సీఐ సంతోష్ గౌడ్ సూచనల మేరకు బిచ్కుంద ఎస్సై రాజు, కానిస్టేబుల్ మోహన్, సీసీఎస్ హెచ్ గణపతి, పీసీ లక్ష్మీకాంత్, శ్రీనివాస్, సీడీఆర్ హెడ్ కాన్స్టేబుల్ శ్రీనివాస్ తదితరులతో కూడిన బృందం ఈ కేసును చేధించినట్లు తెలిపారు. పోలీసుల దర్యాప్తులో భాగంగా ఆదివారం మధ్యాహ్నం బిచ్కుంద ఎస్సై సిబ్బంది తో కలిసి ఫత్లపూర్ శివారులోని రాజస్థాన్ ధాబా ప్రాంతంలో వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా హోండా యునికార్న్ బైక్ (నెం.ఎంహెచ్ 22 బిజే 7881)పై అనుమానాస్పదంగా వెళ్తున్న ఒక వ్యక్తిని పట్టుకొని విచారించారు. నిందితుడు తన పేరు సత్నామ్ సింగ్ చందూ సింగ్ బావరి అని, భుయ్ గల్లి, జరి, పర్భాని, మహారాష్ట్ర అని తేలిందన్నారు. నిందితుడు తన బావమరిది షంషేర్ సింగ్ తో కలిసి గత కొంతకాలంగా కామారెడ్డి జిల్లాల్లోని జాతీయ రహదారుల పక్కన ఉన్న వ్యవసాయ పొలాల ట్రాన్స్ ఫార్మర్లను లక్ష్యంగా చేసుకుని దొంగతనాలకు పాల్పడ్డారు. షంషేర్ సింగ్ ని నిన్న బిక్కనూర్ పోలీసులు పట్టుకొని జైల్ పంపినట్లు తెలిపారు. దొంగతనానికి వెళ్లే ముందు సెల్ ఫోన్‌లను ఇంట్లోనే స్విచ్ ఆఫ్ చేసి, తిరిగి వచ్చిన తర్వాతే ఆన్ చేసేవారని, సైకిల్ ట్యూబ్ సహాయంతో, రంపపు బ్లేడ్‌ను పొడవాటి కర్రకు కట్టి, విద్యుత్ సరఫరాను నిలిపివేసి, ట్రాన్స్ ఫార్మర్‌లను క్రిందికి దించి, స్పానర్లు, కట్టర్ల సహాయంతో రాగి తీగలను దొంగిలించేవారని తెలిపారు. నిందితుడి వద్ద నుండి బైక్, మొబైల్ ఫోన్, ఒక టార్చ్ లైట్, స్క్రూడ్రైవర్, కట్టర్, కటింగ్ ప్లైయర్, ఇనుప రాడ్, రాగి కాయిల్స్ ను పంచ్ సమక్షంలో స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

# ఘనంగా దేవి నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం..




నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మహిళలు సంప్రదాయ దుస్తులు ధరించి, బోనాలను నెత్తిన ఎత్తుకొని భక్తిశ్రద్ధలతో ఊరేగింపులో పాల్గొన్నారు. అమ్మవారికి బోనాలు సమర్పిస్తూ గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని, అందరికీ ఆయురారోగ్యాలు కలగాలని ప్రార్థించారు. మహిళల బోనాల కార్యక్రమంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా హనుమాన్ యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోతరాజు విన్యాసాలు ఉత్సవాలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పోతరాజు సంప్రదాయ విన్యాసాలను గ్రామస్థులు, భక్తులు ఆసక్తిగా తిలకించారు.

# ప్రభుత్వ పథకాలు పొందేందుకు దరఖాస్తు చేసుకోవాలి

నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : ప్రభుత్వ పథకాలు పొందేందుకు అర్హులైన పేదలు దరఖాస్తులు చేసుకోవాలని అర్బన్ ఎమ్మెల్యే దంపాల్ సూర్యనారాయణ గుప్తా తెలిపారు. తెలంగాణ సిక్కు సొసైటీ ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్ ఇల్లు పొందేందుకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. పేదలైన సిక్కులకు ఇల్లు అందేలా తన వంతు ప్రయత్నం చేస్తానని తెలిపారు. ఆరోగ్య శిబిరం నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. పేదలకు ఇలాంటి శిబిరాలు ఎంతగానో ఉపయోగపడతాయని చెప్పారు. అందరూ ఐక్యమత్యంతో ఉంటూ ప్రభుత్వ పథకాలు పొందాలన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సేవా కార్యక్రమాలకు తన వంతు సహాయం ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో తెలంగాణ సిక్కు సొసైటీ అధ్యక్షురాలు తేజ్ దీప్ కౌర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ దర్శన్ సింగ్ సోకి, బీజేపీ కార్పొరేటర్ మఠం పవన్, పవన్ ముందడ, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఔరాద్ పోలీస్‌ల అదుపులో ఫేక్ కరెన్సీ ముఠా

బీచ్కుందా మండలంలో గత యేడాది ఫేక్ కరెన్సీ నోట్లు చెలామణి ముఠా అరెస్టు చేశారు కామారెడ్డి పోలీసులు.కామారెడ్డి జిల్లాలో దొంగ నోట్ల ముఠా ఆటలు పోలీసులు కట్టడి చేయగా ఇప్పుడు ఇందూర్ కు సంబంధించిన వారు నకిలీ నోట్లు రవాణా చేస్తూ దొరకడం ఆందోళన కలిగిస్తోంది. పోలీసులు దొంగ నోట్ల ముఠా ను పట్టుకొని ఆట కట్టించాలి.లేకపోతే అమాయక పౌరులు నష్ట పోయే ప్రమాదం ఉంది.

# గాంధారి ఎస్ బిఐ ఏటీఎంలో చోరి

ఆదివారం ఉదయం చోరీని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా నిందితుల కోసం గాలిస్తున్నారు. ఇటీవల కరీంనగర్ జిల్లా కేంద్రంలోనూ ఇదే తరహాలో చోరి జరిగినట్లు తెలిసింది. కొన్ని రోజుల క్రితం రాజన్నసిరిసిల్లా జిల్లా గొల్లపల్లి వద్ద జరిగిన చోరి కేసు కూడా ఇదే తరహాలో జరిగినట్లు సమాచారం. పోలీసులు అగంతకుల కోసం గాలిస్తున్నారు.

# కీళ్ల నొప్పులను నిర్లక్ష్యం చేయకుండా ప్రారంభ దశలోనే వైద్యులను సంప్రదించాలి

### మెడికవర్ వైద్యులు డాక్టర్ మణిదీప్ రెడ్డి, డాక్టర్ దీపక్

నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : కీళ్ల నొప్పులను నిర్లక్ష్యం చేయకుండా ప్రారంభ దశలోనే వైద్యులను సంప్రదించాలని నిజామాబాద్ మెడికవర్ హాస్పిటల్స్ ఆర్థోపెడిక్ సర్జన్లు డా.మణిదీప్ రెడ్డి, డా.దీపక్ కీళ్ల వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రపంచ ఆర్థరైటిస్ దినోత్సవం సందర్భంగా ఆదివారం నగరంలోని మెడికవర్ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ?ఆర్థరైటిస్ అనేది కీళ్లలో నొప్పి, వాపు, బిగుతుదనం, కదలికల్లో ఇబ్బందులకు కారణమయ్యే వ్యాధి అని తెలిపారు. వయస్సు పెరగడం, అధిక బరువు, కొన్ని రకాల కీళ్ల వ్యాధుల కారణంగా ఈ సమస్యలు తలెత్తవచ్చని వివరించారు. డాక్టర్ మణిదీప్ రెడ్డి సూచించారు. సరైన సమయంలో వ్యాధిని గుర్తించి చికిత్స తీసుకోవడం ద్వారా నొప్పిని తగ్గించుకోవడంతో పాటు కీళ్ల పనితీరును మెరుగుపరుచుకోవచ్చని తెలిపారు. డాక్టర్ దీపక్ మాట్లాడుతూ కీళ్ల ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి క్రమం తప్పకుండా తగిన వ్యాయామం చేయడం, శరీర బరువును నియంత్రణలో ఉంచుకోవడం, సమతుల ఆహారం తీసుకోవడం, వైద్యుల సూచనలను పాటించడం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. కీళ్ల నొప్పులు ఎక్కువ కాలం కొనసాగితే సొంత వైద్యం చేసుకోకుండా ఆర్థోపెడిక్ నిపుణులను సంప్రదించాలని సూచించారు. ఆర్థరైటిస్ సమస్య ప్రతి ఒక్కరిలో ఒకే విధంగా ఉండదని, వ్యాధి రకాన్ని బట్టి చికిత్స విధానం మారుతుందని వైద్యులు తెలిపారు. అవసరాన్ని బట్టి మందులు, ఫిజియోథెరపీ, ఇతర ఆధునిక చికిత్సా విధానాలతో రోగులకు ఉపశమనం కల్పించవచ్చని వివరించారు. ఈ సందర్భంగా సోమవారం అక్టోబర్ 12న మెడికవర్ హాస్పిటల్స్



నిజామాబాద్‌లో ఉచిత డాక్టర్ కన్సల్టేషన్, ఎక్స్ రే స్క్రీనింగ్ అందిస్తున్నట్లు వైద్యులు తెలిపారు. కీళ్ల నొప్పులతో బాధపడుతున్న వారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని డాక్టర్ మణిదీప్ రెడ్డి, డాక్టర్ దీపక్ సూచించారు. ప్రజలు కీళ్ల ఆరోగ్యంపై అవగాహన పెంపొందించుకొని, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని, సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించి తగిన చికిత్స తీసుకోవాలని వారు పిలుపునిచ్చారు.

# సిరిసిల్ల జేఎన్టీయూ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని సీఎంకు కేటీఆర్ విజ్ఞప్తి

### రూ.402 కోట్లతో మంజూరైన శాశ్వత క్యాంపస్ నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలి కొత్త క్యాంపస్ పూర్తయ్యే వరకు ప్రస్తుత ప్రాంగణంలోనే కళాశాల కొనసాగించాలి

సిరిసిల్లా, బతుకమ్మ : రాజన్న సిరిసిల్ల జిల్లాలోని జేఎన్టీయూ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. కళాశాల శాశ్వత క్యాంపస్ నిర్మాణంలో జరుగుతున్న జాప్యాన్ని నివారించి, విద్యార్థుల విద్యాభ్యాసానికి ఎలాంటి ఆటంకం కలగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. 2021లో రూ.402 కోట్ల పరిపాలనా అనుమతులతో మంజూరైన జేఎన్టీయూ ఇంజినీరింగ్ కళాశాల శాశ్వత క్యాంపస్ నిర్మాణం ఇప్పటికీ పెండింగ్‌లో ఉందని కేటీఆర్ పేర్కొన్నారు. మండేపల్లి గ్రామంలో 20 ఎకరాల భూమిని కేటాయించినప్పటికీ, నిర్మాణ పనులు ప్రారంభం కాకపోవడంతో కళాశాల ప్రస్తుతం అగ్రహారంలోని డిగ్రీ కళాశాల ప్రాంగణంలో తాత్కాలికంగా కొనసాగుతోందని తెలిపారు. కళాశాలను ప్రస్తుత ప్రాంగణం నుంచి మరో ప్రైవేటు భవనానికి తరలించే ప్రతిపాదనలు విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బందికి ఇబ్బందులు కలిగించే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఇప్పటికే ఉన్న తరగతి గదులు, ప్రయోగశాలలు, ఇతర మౌలిక సదుపాయాలు నిరుపయోగం కాకుండా చూడాలని సూచించారు. ఈ నేపథ్యంలో మండేపల్లిలో కేటాయించిన స్థలంలో శాశ్వత క్యాంపస్ నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేసి పనులను వేగవంతం చేయాలని, కొత్త క్యాంపస్ పూర్తయ్యే వరకు కళాశాలను ప్రస్తుత ప్రాంగణంలోనే కొనసాగించేందుకు అనుమతించాలని కేటీఆర్ కోరారు. తగిన ప్రత్యామ్నాయ ఏర్పాట్లు జరిగే వరకు కళాశాల ప్రస్తుత ప్రాంగణాన్ని ఖాళీ చేయాలంటూ నోటీసులు జారీ చేయకుండా సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లాతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల విద్యార్థులకు నాణ్యమైన



సాంకేతిక విద్య అందించడంలో ఈ కళాశాల కీలకమని కేటీఆర్ పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని సమస్యలను పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి తక్షణమే జోక్యం చేసుకోవాలని కోరారు.

# ఢిల్లీలో అక్రమ అరెస్టులు నిర్బంధాన్నిమానుకోవాలి

### సిపిఎం నాయకుల ధర్నా

నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ జంతర్ మంతర్ వద్ద చేపట్టిన నిరసన కార్యక్రమంలో అక్రమ అరెస్టులు, నిర్బంధాన్ని మానుకోవాలని సీపీఎం నాయకులు నిరసన వ్యక్తం చేశారు. సిపిఎం పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదావారం గాంధీ చౌక్ లోని గాంధీ విగ్రహం వద్ద సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నల్లజెండాలతో నిరసన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ రమేష్ బాబు, కార్యదర్శి వర్గ సభ్యులు పెద్ది వెంకట్రాములు మాట్లాడుతూ ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ జనతా పార్టీ ,ఇతర ప్రతిపక్ష పార్టీలు జంతర్ మంతర్ వద్ద నిరసన కార్యక్రమాలకు పిలుపునిచ్చిన సందర్భంలో నిరసనకారులను ఎక్కడికక్కడ అక్రమంగా నిర్బంధించడంతో పాటు ఢిల్లీ మొత్తం కర్ఫ్యూను తలపించే విధంగా అప్రకటిత ఎమర్జెన్సీని ప్రకటించి భారీకేట్లను మిలిటరీని వేలాదిమంది పోలీసులను ప్రయోగించి సిపిఎం పార్టీ నాయకులను పార్టీ కార్యాలయం నుండే దౌర్జన్యంగా పార్టీ అఖిల భారత కార్యదర్శి బేబి, పొలిట్‌బ్యూరో సభ్యులను రోడ్ల పైన ఈడ్చుకెళ్లూ, సిజెపి నాయకులను విమానంలోనే అక్రమంగా చొరబడి అరెస్టులు చేయటంతో పాటు, వామపక్ష ప్రజాసంఘాల నాయకులను దారుణంగా పోలీస్ స్టేషన్లకు తరలించారని వేలాది మందిని నిరసనకారులను అరెస్టులు చేసి నిర్బంధించటం దారుణమన్నారు. ప్రజాస్వామ్యతంగా శాంతియుత నిరసనకు పిలుపునిచ్చిన ప్రజలను ఎమర్జెన్సీని




తలపించే పద్ధతుల్లో భయానక వాతావరణంలో సృష్టించటం నరేంద్ర మోడీ ప్రభుత్వానికే చెల్లిందని, ఒక వ్యక్తిని కాపాడటం కొరకు కోట్లాదిమంది ప్రజల మనోభావాలను లెక్కలోకి తీసుకోకపోవడం నిరంకుశత్వానికి నిదర్శనం అని తెలిపారు. ఇప్పటికైనా నరేంద్ర మోడీ ప్రభుత్వం నిర్బంధం వీడనాడి, ప్రజల కోరిక మేరకు గణేష్ కుమార్ ను బర్తరఫ్ చేయాలని పోలీస్ బలగాలను వెనక్కి తీసుకోవాలని, అక్రమ కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు విగ్నేష్ నగర నాయకులు అనసూయమ్మ, ఉద్ధవ్, అంజయ్య, శంషొద్దీన్, ఇ.వి ఎల్ నారాయణ,రాజు, యశ్వంత్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# అప్రకటిత విద్యుత్ కోతలపై రైతుల ఆందోళన

మాక్లూర్, బతుకమ్మ : అప్రకటిత విద్యుత్ కోతలకు నిరసనగా అడవి మామిడిపల్లి గ్రామంలో రైతులు సబ్‌స్టేషన్‌ను ముట్టడించారు. ఆదివారం నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ నియోజకవర్గం అడవి మామిడిపల్లిలో పంటలకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ రహదారిపై బైఠాయించి నిరసన తెలిపారు. రైతుల ఆందోళనతో ట్రాఫిక్ జాం కావడంతో పోలీసులు వారిని అరెస్టు చేశారు. రైతుల అరెస్టును ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. అరెస్ట్ చేసిన రైతులను వెంటనే విడుదల చేయాలని, రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. రైతుల డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.



# రెడ్ క్రాస్ చైర్మన్ ను సన్మానించిన విశ్వబ్రాహ్మణ మహాసభ



నిజామాబాద్ సిటీ, బతుకమ్మ: ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నూతన మేనేజింగ్ కమిటీకి ఎన్నిక అయింది. ఆ సందర్భంలో రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ పోతాన్కర్ లక్ష్మీనారాయణ, కోశాధికారి కెంపుల నాగరాజు ను నగరం లోని ఆదివారం ఓ ప్రవేటు కార్యాలయం లో అఖిల భారత విశ్వబ్రాహ్మణ మహాసభ నిజామాబాద్ జిల్లా శాఖ సభ్యులు కలిసి శుభాకాంక్షలు తెలిపి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అఖిల భారత విశ్వబ్రాహ్మణ మహాసభ మహిళా అధ్యక్షురాలు మడుపు స్వప్న మాట్లాడుతూ జిల్లా ప్రజలకు రక్తదాన సేవ కార్యక్రమాలు మరింత విస్తరించేవిధంగా సామాజిక సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపట్టేందుకు కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి లక్ష్మి, విజయ, కోశాధికారి లత, వర్కింగ్ ప్రెసిడెంట్ కవిత, ఉపాధ్యక్షురాలు కృష్ణవేణి, కార్యవర్గ సభ్యులు లత, చంద్రకళ, ముఖ్య సలహాదారు గీత,కార్యవర్గ సభ్యులు సదానందం తదితరులు పాల్గొన్నారు.

# పెళ్లి చేసుకుంటానని నమ్మించి వివాహితను మోసం చేసిన ఇన్స్ పెక్టర్ అరెస్టు



వెబ్ డెస్క్, బతుకమ్మ : సైదాబాద్ పోలీస్ స్టేషన్‌లో డీఐగా విధులు నిర్వహిస్తున్న ఇన్స్ పెక్టర్ బాలస్వామి ఓ వివాహితను పెళ్లి చేసుకుంటానని నమ్మించి మోసం చేసిన ఘటన ఆమె పోలీసులకు ఫిర్యాదు చేయడంతో విషయం వెలుగులోకి వచ్చింది. డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ పని చేస్తున్న బాల స్వామి వివాహిత భర్త మంచాన పడడంతో ఆమెపై కన్నేసిన ఆయన నీ భర్త ఎక్కువ రోజులు బతకడని, నేను నిన్ను పెళ్లి చేసుకుంటానని నమ్మించి 2017 నుంచి పెళ్లి పేరుతో మోసం చేశారని శారీరక సంబంధం పెట్టుకున్నాడని బాధిత మహిళ ఫిర్యాదులో పేర్కొన్నారు. తన భర్త మరణించిన తర్వాత కూడా పెళ్లి హామీ ఇచ్చి తనతో సంబంధించాడని ఆమె ఆరోపించారు. అప్పటికే అతనికి పెళ్లి జరిగిందని తెలిసి మహిళ బాలస్వామిని నిలదీయగా విడాకులయ్యాయని మాయమాటలు చెప్పి వివాహేతర సంబంధం కొనసాగించిందని తెలిపింది. భార్య, పిల్లలు ఉన్నారని తెలిసి ఆమె మోసపోయానని పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆమె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు సైదాబాద్ పోలీసులు తెలిపారు.

# విద్యార్థులపై మోడీ ప్రభుత్వ నిర్బంధాన్ని ఖండించండి

### సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ డిమాండ్



నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ : భారత ఎన్నికల కమీషనర్ ను వెంటనే తొలగించాలని ఎస్ఆర్ఐ ప్రక్రియ రద్దు చేయాలని, ఢిల్లీలో విద్యార్థి ఉద్యమంపై ప్రభుత్వ పోలీస్ నిర్బంధాన్ని తొలగించాలని వ్యతిరేకిస్తూ సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) పార్టీ జిల్లా కార్యదర్శి వనమాల కృష్ణ డిమాండ్ చేశారు. ఆదివారం నిజామాబాద్ అర్బన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కోటగల్లి శ్రామిక భవన్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత ఎన్నికల ప్రధాన కమీషనర్ జ్ఞానేశ్ కుమార్ ఓటు హక్కును, ప్రజాస్వామ్యాన్ని ప్రమాదంలో పడేశారన్నారు. ఈ వైఖరిని నిరసిస్తూ జ్ఞానేష్ కుమార్ రాజీ నామా చేయాలని డిమాండ్ చేస్తూ జంతర్ మంతర్ వద్ద నిన్నటి నుండి విద్యార్థులు నిరసనకు పిలుపునిచ్చారన్నారు. కేంద్ర ప్రభుత్వం తన పోలీసు బలగాలతో విద్యార్థులను ఎక్కడికక్కడ అరెస్టు చేస్తూ, వారిపై నిర్బంధాన్ని ప్రయోగించిందన్నారు. రైలు, బస్సు, ఇంటర్ నెట్ బంద్ చేసి ఎమర్జెన్సీ వాతావరణాన్ని సృష్టించిందన్నారు. కేంద్ర ప్రభుత్వ దుశ్చర్యను మాస్ లైన్ పార్టీ ఖండిస్తుందన్నారు. ఓటు హక్కు కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిదన్నారు. ఓట్ చోరీ చేస్తూ అడ్డదారిలో అధికారం చెలాయిస్తున్న మోడీ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయన్నారు. మోడీ ప్రభుత్వ నిరంకుశ నియంతృత్వ విధానాలను ఖండించాలని పిలుపు నిచ్చారు. జ్ఞానేష్ కుమార్ ను వెంటనే తొలగించాలని, కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్ఐఆర్ ను రద్దు చేయాలని, తొలగించిన ఓట్లను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఢిల్లీలో జరిగే ధర్నాకు సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నామన్నారు. ఈ విలేకరుల సమావేశంలో సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ రాష్ట్ర నాయకులు ఎం.నరేందర్, జిల్లా నాయకులు వెంకన్న, రాజేశ్వర్, గంగాధర్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ పోటీలకు ఇందల్వాయి విద్యార్థులు



ఇందల్వాయి, బతుకమ్మ : ఈనెల 11,12,13వ తేదీలలో మెదక్ జిల్లా తూప్రాన్ లో జరుగుతున్న 45వ జూనియర్ బాయ్స్ షూటింగ్ బాల్ రాష్ట్రస్థాయి టోర్నమెంట్లో ఇందల్వాయి మండల కేంద్రానికి చెందిన ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు జడ్పిహెచ్ఎస్ ఇందల్వాయి పాఠశాల చెందిన విశాల్, సతీష్, సాత్విక్, గణ శ్యాం అనే క్రీడాకారులు సెలెక్ట్ అయినట్లు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు భూపతి రాజేశ్వర్ తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులకు గ్రామ సర్పంచ్ లోకని గంగమని గంగారం, ఉపసర్పంచ్ శ్రీనివాస్ గౌడ్తోపాటు పాఠశాల అభ్యున్నతికి పాటుపడే పలువురు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరామిరెడ్డి, క్రీడాకారులు, వ్యాయామ ఉపాధ్యాయుడు పాల్గొని క్రీడాకారులను అభినందించారు.

## మైనర్ల ఆన్ లైన్ రక్షణకు సుప్రీంకోర్టు చర్యలను స్వాగతించిన సాధన ఎన్జీఓ




కామారెడ్డి, బతుకమ్మ : సామాజిక మాధ్యమాలు, ఇతర డిజిటల్ వేదికల్లో మైనర్లకు చట్టపరమైన రక్షణ కల్పించే అంశంపై సుప్రీంకోర్టు తీసుకున్న చొరవను సాధన స్వచ్ఛంద సంస్థ స్వాగతిస్తున్నట్లు సాధన సంస్థ డైరెక్టర్ డాక్టర్ ఆలూరి కామేశ్వరి అన్నారు. మైనర్లకు సంబంధించిన చట్టాలను డిజిటల్ వేదికలు తప్పనిసరిగా పాటించేలా చట్టపరమైన నిబంధనలను రూపొందించే అవకాశాన్ని పరిశీలించాలని కేంద్ర ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు ఆదేశించడాన్ని కీలక పరిణామంగా పేర్కొంది. ప్రస్తుతం పిల్లలు సామాజిక మాధ్యమాలను విస్తృతంగా వినియోగిస్తున్న నేపథ్యంలో ఆన్ లై న్ లైంగిక వేధింపులు, అక్రమ రవాణా, సైబర్ వేధింపులు, బెదిరింపుల వంటి ప్రమాదాల నుంచి వారిని రక్షించేందుకు పటిష్టమైన చర్యలు అవసరమని అన్నారు. పిల్లల హక్కుల పరిరక్షణ, ఆన్ లైన్ ప్రమాదాల నివారణ కోసం స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వాలు, చట్ట అమలు సంస్థలతో కలిసి జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ సంస్థ దేశవ్యాప్తంగా పని చేస్తోందన్నారు. డిజిటల్ ప్రపంచంలో పిల్లలకు సురక్షిత వాతావరణం కల్పించేందుకు సమన్వయంతో చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఆమె పేర్కొన్నారు.

## బస్వాపూర్ గ్రామంలో 'విజిఎస్' సామాజిక తనిఖీ గ్రామసభ

### అభివృద్ధి పనులు, చేయూత పెన్షన్లపై క్షుణ్ణంగా చర్చ



మద్నూర్,బతుకమ్మ; జుక్కల్ మండలంలోని బస్వాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ వి. రమణ సురేష్ అధ్యక్షతన వి.జి.ఎస్ సోషల్ ఆడిటింగ్ సామాజిక గ్రామసభ ఆదివారం ఘనంగా జరిగింది.ఈ సభలో 2025–2026 ఆర్థిక సంవత్సరానికి సంబం ధించి వి.జి.ఎస్ నిధుల కింద గ్రామంలో చేపట్టిన వివిధ రకాల అభివృ ద్ధి పనులపై అధికారులు, ప్రజాప్రతినిధులు గ్రామస్తులతో క్షుణ్ణంగా చర్చించారు. పనుల నాణ్యత, నిధుల వినియోగాన్ని సామాజిక తనిఖీ బృందం పరిశీలించింది. అనంతరం గ్రామంలో అర్హులకు చేయూత పెన్షన్లు సరిగ్గా అందుతున్నాయా లేదా అనే అంశంపై గ్రామసభలో ప్రత్యేకంగా చర్చించారు. లబ్ధిదారుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో వి.జి.ఎస్. ఎస్ఆర్పి గంగరాజు, డిఆర్పి నరసింహులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి భరద్వాజ్, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ రాజు, ఉప సర్పంచ్ బి. అనిల్ కుమార్ పాల్గొని మాట్లాడారు. గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ సభలో వార్డు సభ్యులు కె. మల్లు గొండ, ఎం. సంగ్రామ్, ఎం. నాగనాథ్, ఎల్. బీరుగొండతో పాటు ఉపాధి హామీ సిబ్బంది, గ్రామ పంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# పేద ఆడబిడ్డల పెళ్లిళ్లకు కాంగ్రెస్ ప్రభుత్వం భరోసా

### 275 మంది లబ్ధిదారులకు రూ. 2.75 కోట్లకు పైగా ఆర్థిక సాయం

### ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్





నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : పేద ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోందని, ఆడబిడ్డల వివాహాలు పేద కుటుంబాలకు ఆర్థిక భారంగా మారకూడదనే ఉద్దేశంతో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆదివారం నిజామాబాద్ నగరంలోని రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గానికి చెందిన 275 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి??షాదీ ముబారక్ పథకాల కింద మొత్తం రూ. 2,75,31,900 విలువైన ఆర్థిక సహాయ చెక్కులను తెలంగాణ ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్, నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ అందజేశారు. ఈ సందర్భంగా మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ రాష్ట్రం ఆర్థిక సవాళ్లను ఎదుర్కొంటున్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో షాదీ ముబారక్ పథకం కింద 149 మంది లబ్ధిదారులకు రూ. 1,49,17,284, కళ్యాణ లక్ష్మి పథకం కింద 126 మంది లబ్ధిదారులకు రూ. 1,26,14,616 విలువైన చెక్కులను పంపిణీ చేసినట్లు వివరించారు. ఈ రెండు పథకాల ద్వారా మొత్తం 275 మంది లబ్ధిదారులకు రూ.2,75,31,900 ఆర్థిక సహాయం అందించినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీల అమలుకు చర్యలు చేపట్టిందని షబ్బీర్ అలీ పేర్కొన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ వంటి పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, రైతు రుణమాఫీ, రైతు భరోసా, యువతకు ఉపాధి అవకాశాల కల్పన, సన్నబియ్యం పంపిణీ వంటి కార్యక్రమాల ద్వారా పేద,మధ్యతరగతి కుటుంబాలకు అండగా నిలవడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు.

**తులం బంగారం ఇవ్వాల్సిందే : అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్**

నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ : కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం తులం బంగారం ఇవ్వాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు. నగరంలోని రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో ఆదివారం కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి పథకంపై ప్రజల్లో అనేక సందేహాలు ఉన్నాయని, పథకం నిలిపివేస్తారనే పుకార్లు వస్తున్నాయన్నారు. దీనిపై అధికారులు, కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు స్పష్టత ఇవ్వాలన్నారు. ఇప్పటికే ప్రభుత్వం ఏర్పడి మూడు సంవత్సరాలు కావస్తుందని, కనీసం హామీ ఇచ్చిన సమయంలో ఉన్న ధరకే బంగారం ఇవ్వాలన్నారు. అలాగే కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలకు నమోదు చేసుకున్న లబ్ధిదారులకు తొందరగా అందజేయాలని సూచించారు. మొత్తం 275 మంది లబ్ధిదారులకు 2.75 కోట్ల విలువైన చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ,నూడా చైర్మన్ కేశ వేణు, బీజేపీ కార్పొరేటర్లు నాగోల్ల లక్ష్మీనారాయణ, మఠం పవన్, జగదీష్ కులకర్ణి, న్యాలం సునీత రాజు, బంటు ప్రీతి ప్రవీణ్, ఇప్పకాయల సుమిత్ర కిషోర్, నాయకులు పంచరెడ్డి శ్యామ్, పవన్ ముందడ తదితరులు పాల్గొన్నారు.

# చందూర్‌లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

### ముఖ్య అతిథిగా పాల్గొన్న పోచారం శ్రీనివాస్ రెడ్డి



వర్ని, బతుకమ్మ : చందూర్ మండల కేంద్రంలోని విక్టరీ మోడల్ స్కూల్‌లో నిర్వహించిన బతుకమ్మ సంబరాలకు ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి, మాజీ రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మెన్ కాసుల బాలరాజులు హాజరయ్యారు. బాన్సువాడ పట్టణంలోని 1000 డబుల్ బెడ్‌రూం కాలనీలో ఏర్పాటు చేసిన 44 అడుగుల భారీ బతుకమ్మ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద బతుకమ్మగా నిర్వాహకులు పేర్కొన్న ఈ భారీ బతుకమ్మను చూసేందుకు ప్రజలు ఆసక్తి కనబరిచారు. ఈ సందర్భంగా బాన్సువాడ పట్టణం, చందూర్ మండల కేంద్రానికి చెందిన మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని, సంప్రదాయ బతుకమ్మ పాటలు పాడుతూ, కోలాటాలు ఆడుతూ ఉత్సాహంగా సంబరాలు జరుపుకున్నారు. రంగురంగుల పూలతో బతుకమ్మలను అలంకరించి, తెలంగాణ సంస్కృతి??సంప్రదాయాల గొప్పతనాన్ని చాటిచెప్పారు. తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతితో ముడిపడిన జీవన విధానానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ వేడుకలు మహిళల ఆనందోత్సాహాల మధ్య సందడిగా సాగాయి.ఈ కార్యక్రమాల్లో బాన్సువాడ పట్టణ, చందూర్ మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, మహిళలు,స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ఆర్ట్స్ కళాశాల వద్ద బతుకమ్మ సంబరాలు



హైదరాబాద్, బతుకమ్మ:మన తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మను ఉస్మానియా ఆర్ట్స్ కాలేజీ వేదికగా జరుపుకోవడం సంతోషంగా ఉంది అన్నారు తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత అన్నారు. ఆదివారం సాయంత్రం ఆర్ట్స్ కళాశాల వద్ద టీఆర్ఎస్ ఆధ్వర్యంలో బతుకమ్మ ఉత్సవాలను నిర్వహించారు. ఈసందర్భంగా కవిత ఓయూ విద్యార్థులు, మహిళలతో కలిసి ఇక్కడ బతుకమ్మ ఆడటం ఎప్పటికీ మర్చిపోలేనిది అన్నారు. బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించి దిగ్విజయం చేసేందుకు కృషి చేసిన విద్యార్థి సోదర, సోదరీమణులకు, వివిధ విద్యార్థి సంఘాల నాయకులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.





# కొత్త జిల్లా ఏర్పాటుతో కామారెడ్డి అభివృద్ధి

### కామారెడ్డి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్దన్

కామారెడ్డి, బతుకమ్మ : రాష్ట్ర సమగ్ర అభివృద్ధి, పరిపాలన వికేంద్రీకరణ, ప్రజలకు పాలనను మరింత చేరువ చేయడమే లక్ష్యంగా కేసీఆర్ ప్రభుత్వం కొత్త జిల్లాలను ఏర్పాటు చేశారన్నారు. భారత రాష్ట్ర సమితి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశానుసారం కామారెడ్డి జిల్లా ఏర్పాటు జరిగి పది సంవత్సరాలు అయిన సందర్భంగా కామారెడ్డి జిల్లా కేంద్రంలోని మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ ఇంటి వద్ద దశాబ్ది ఉత్సవాల సభను ఏర్పాటు చేశారు. ఈ సభను ఉద్దేశించి గంప గోవర్ధన్ మాట్లాడుతూ 14 ఏళ్ల సుదీర్ఘ తెలంగాణ ఉద్యమంలో ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని, తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా, తెలంగాణ ప్రజల ఆకాంక్షే తన లక్ష్యంగా ముందుకు సాగి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన నాయకుడు కల్వకుంట్ల చంద్రశేఖర్ అన్నారు. దశాబాల తెలంగాణ ప్రజల కలను సాకారం చేసిన అనంతరం కామారెడ్డికి జిల్లా కేంద్రం హోదా లభించిందని, కామారెడ్డి జిల్లా కేంద్రంగా ఏర్పాటై పదేళ్లు పూర్తయిన సందర్భంగా కామారెడ్డి జిల్లా పదేళ్ల పండుగ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించామన్నారు. కామారెడ్డిని జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేయడంలో కేసీఆర్ చూపిన దూరదృష్టిని, ఈ ప్రాంత అభివృద్ధి పట్ల ఆయన తీసుకున్న నిర్ణయాలను స్మరించుకున్నారు. ఒక ప్రాంతం జిల్లా కేంద్రంగా అవతరించడం అంటే కేవలం పరిపాలనా హోదా పొందడం మాత్రమే కాదని, ప్రభుత్వ కార్యాలయాలు ప్రజలకు చేరువ కావడం, పరిపాలనా సేవలు అందుబాటులోకి రావడం, ప్రాంతీయ అభివృద్ధికి కొత్త అవకాశాలు ఏర్పడటం, స్థానిక ప్రజల ఆకాంక్షలకు గుర్తింపు లభించడం కూడా కామారెడ్డి జిల్లా ఏర్పాటు ఈ ప్రాంత చరిత్రలో అలాంటి ఒక కీలక మైలురాయిగా నిలిచింది. కామారెడ్డి జిల్లా ఉన్నంతకాలం జిల్లా చరిత్రలో కేసీఆర్ పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జుక్కల్ మాజీ శాసనసభ్యులు హనుమంత్ షిండే, బిఆర్ఎస్ పార్టీ జిల్లా



అధ్యక్షులు ముజీబుద్దిన్, కామారెడ్డి మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రేమ కుమార్, మాచారెడ్డి మాజీ జెడ్పిటిసి మిల్కూరి రామ్ రెడ్డి, కామారెడ్డి పట్టణ అధ్యక్షులు జూకంటి ప్రభాకర్ రెడ్డి, కామారెడ్డి మండల ప్రధాన కార్యదర్శి బలరాజ్, పాల్వంచ మండల అధ్యక్షుడు రాజా గౌడ్, మాచారెడ్డి మండల అధ్యక్షుడు బాలచంద్రం, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 25 ఏళ్ల తరువాత పూర్వ విద్యార్థులఅపూర్వ సమ్మేళనం





### తీపి గుర్తులను నెమరేసు కున్న పూర్వ విద్యార్థులు

తాడ్వాయి, బతుకమ్మ; : జ్ఞాపకం..వృత్తి, ఉద్యోగ, వ్యాపార రీత్యా ఏ స్థాయిలో ఉన్న చిన్న నాటి మిత్రులు కనిపిస్తే తెలియకుండానే చిన్న పిల్లల అయిపోతాం.. బడిలో చేసిన చిలిపి చేష్టలు, అల్లరి పనులు తలచు కుంటూ ఆనం దంలో మునిగి తేలు తాం. కామారెడ్డి జిల్లాలో ని తాడ్వాయి మండలం లోని బ్రాహ్మణపల్లి గ్రామంలో 2021 సంవ త్సరంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బ్రా హ్మణపల్లి)లో చదివిన పదవ తరగతి పూర్వ విద్యార్థులు...అడు గడు గునా అలాంటి జ్ఞాప కాల దొంతరలే కనిపిం చాయి. అపురూపమైన రోజు లెంతో అమూ ల్య మైనవి. వసంతాల వెను క దాగిన ఆత్మీయత సం బురంగా సాగింది. స్నేహ పరిమళాలతో ఆనందం గా పసి ప్రాయ పుజీవన ఉషోద యపు వాకిళ్ళలో జ్ఞాన బీజా లెన్నో చల్లు తూ అక్షరాల ఆలింగనం తో నిత్యం ప్రకాశించే ఈ జ్యోతులకు కుసుమ వందనాలు.25 సంవ త్సరాల తర్వాత పూర్వ విద్యార్థులందరూ ఆది వారం బ్రాహ్మణపల్లి గ్రా మంలో ఒక వేదికగా పూ ర్వ విద్యార్థుల సమ్మేళ నంలో సందడి చేశారు. ఆత్మీయ పలకరింపులు, ఆలింగనా ల నడుమ నాటి మధుర స్మృతుల ను నెమరేసుకున్నారు. తమ విద్య,వైవాహిక, ఉద్యోగ జీవిత విశేషాలు కుటుంబ నేపథ్యాల విషయాలపై ఒకరికొకరు తమపిల్లలు చదువుల గురించి వివరాలు చెప్పు కుంటు ఎంతో ఆనం దోత్సాహాలతో గడిపారు. వారి సంతోషానికి అవ ధులు లేవు. ఆనందాల నవ్వులే వెల్లివిరిశాయి. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రముఖులు చిన్ననాటి స్నేహితులను కలిసి బాల్యస్మృ తులు గుర్తుచే సుకున్నారు.

#### గురువులకు సన్మానం..

ఈ సందర్భంగా అలనా టి గురువులను గణితం పూర్వ ఉపాధ్యాయులు హన్మంత్ రెడ్డి,ఇంగ్లీష్ పూర్వ ఉపాధ్యాయులు శ్రీశైలం, సోషల్ పూర్వ ఉపాధ్యాయులు సంగ య్య,హిందీ పూర్వ ఉపా ధ్యాయురాలు విద్యా, సా మాజిక పూర్వ ఉపాధ్యా యులు నరసయ్య , తెలుగు పూర్వ ఉపా ధ్యాయులురవి శంకర్, సైన్స్ పూర్వ ఉపాధ్యా యులు వెంకట్ రావు, సామాజిక పూర్వ ఉపా ధ్యాయులు నరసిం హులను పూర్వ విద్యా ర్థులు శాలువాతో సన్మానించి వారి పాత జ్ఞాపకా లను నెమరే సుకున్నారు.ఆత్మీయ ఆలింగనాలు పలకరిం పులు.. ఆటల పాటలతో అలరించారు. అపురూప క్షణాలను చరవాణు ల్లో బంధించారు. అనంతరం ఆత్మీయ విందు ఆరగిం చారు. ఈ కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏడ్గి ప్రీమియర్ లీగ్ సీజన్-3 ప్రారంభం

జక్కల్ ,బతుకమ్మ ;జుక్కల్ మండలంలోని పెద్ద ఏడ్గి గ్రామంలో ఏడ్గి ప్రీమియర్ లీగ్ సీజన్--3ను డా. ఆనంద్ రావు ప్రారంభించారు. ఆదివారం ఉదయం జరిగిన ప్రారంభోత్సవ సందర్భంగా క్రీడలు యువత శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, ఐకమత్యం, నాయకత్వ లక్షణాలను పెంపొందించడానికి దోహదపడతాయని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని యువ క్రీడాకారులకు తమ ప్రతిభను ప్రదర్శించేందుకు ఇలాంటి టోర్నమెంట్లు మంచి అవకాశాన్ని కల్పిస్తాయని తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలను ప్రోత్సహించడం ద్వారా యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడంతో పాటు ప్రతిభావంతులైన క్రీడాకారులను వెలికితీయవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆస్పత్వార్ అనిల్, మాజీ సర్పంచ్ ఆస్పత్వార్ వినోద్, సంగమేశ్వర్, యువ నాయకులు సాయి కర్ణ జాధవ్, రవీందర్ ,ఖండేరావు,టోర్నమెంట్ నిర్వాహకులు, క్రీడాకారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



# అంగరంగ వైభవంగా దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు..

### – బాలత్రిపుర సుందరి దేవి రూపంలో దుర్గామాత...





రుద్రూర్, బతుకమ్మ న్యూస్ : రుద్రూర్ మండల కేంద్రంలో మండపంలో ఆదివారం దుర్గామాత అమ్మవారు కొలువుదీరారు. ఆలయ కమిటీ నిర్వాహకులు 25 వ వార్షికోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహిస్తున్నారు. ముందుగా గ్రామ శివారు నుండి మండపం వరకు ప్రధాన వీధుల గుండా భజనలు, కీర్తనలతో అమ్మవారి శోభయాత్రను ఘనంగా నిర్వహించారు. తొమ్మిది రోజులపాటు అమ్మవారికి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యాలు సమర్పిస్తారు. ప్రతిరోజు అమ్మవారు ఒక్కొక్క రూపంలో భక్తులకు దర్శనమించనున్నారు. మొదటిరోజు అమ్మవారు శ్రీ బాలత్రిపుర సుందరి దేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. అదేవిధంగా 11 రోజుల పాటు మండపం వద్ద నిత్య అన్నదాన కార్యక్రమం, భజన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ పూజ కార్యక్రమంలో దుర్గామాత మాలధారణ స్వాములు, ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# మోడీ సర్కార్ బలప్రయోగంతో ప్రజల గొంతులను మూయించలేరు

### సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంథా)నాయకులు ప్రభాకర్



ఇందూర్, బతుకమ్మ : ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద పోలీసు బలగాలచే నిరసనకారుల పై జరిపిన అమానుష దాడులను ఖండిస్తున్నామని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంథా) సంయుక్త జిల్లా కార్యదర్శి ప్రభాకర్, జిల్లా కమిటీ నాయకులు దేవారాంలు అన్నారు. ఆదివారం ఆర్మూర్ లోని కుమార్ నారాయణ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ అణిచివేత, కూల్చివేత అభివృద్ధికి చిహ్నాలు కావని ఎద్దేవ చేస్తూ మోడీ కి దౌర్జన్యపూరితంగా పరిపాలించిన పాలకులకు పట్టిన గతే పడుతుందన్నారు. బిజెపి అధికారంలోకి రావడానికి కాంగ్రెస్ పార్టీ తప్పిదాలను, అత్యవసర పరిస్థితి (ఎమర్జెన్సీ) చీకటి రోజులు మా పాలనలో ఉండవని మేము ప్రజాస్వామ్య ప్రేమికులమని గొప్పగా చెప్పి అధికారంలోకి వచ్చారని, ప్రజాస్వామ్యం అంటే ప్రజల ఓట్లను తొలగించడమా అని ప్రశ్నించారు. భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కు ఓటు హక్కును అందరికీ కలిపి ఇస్తే, మోడీ సర్కార్ కొందరికే పరిమితం చేసే విధంగా రాజ్యాంగం కల్పించిన హక్కులను చట్టాలను మార్చి మతోన్మాద రాజకీయాలను భిన్నించే వారి, ప్రతిపక్ష పార్టీల ఓట్లను రద్దు చేసే విధంగా ఎన్నికల కమిషన్ ప్రజాస్వామీకంగా ఎన్నుకునే పద్ధతిని మార్చి తన చెప్పు చేతుల్లో ఉంచుకునే విధంగా సవరణలు చేశారని ఆరోపించారు. దేశంలో 13 కోట్ల 40 లక్షల ఓట్లను రద్దుచేసి మరో నాలుగు ఐదు కోట్ల ఓట్లరద్దుకు నోటీసులు ఇచ్చి ఇదే పెద్ద ప్రజాస్వామ్యమని బిజెపి శక్తులు నమ్మమంటారన్నారు. ఎన్నికల కమిషన్ స్వతంత్ర గా పని చేయకుండా ప్రజాస్వామ్యుతంగా మెజార్టీ, ఏకగ్రీవ నిర్ణయాలను చేయనివ్వకుండా వ్యక్తిగత నిర్ణయాలతో అనేక రాష్ట్రాల్లో ఓట్ల గల్లంతు చేసి అధికారంలోకి వచ్చారని అన్నారు. దేశవ్యాప్తంగా ఢిల్లీకి బయలుదేరి 250 రైళ్ళను, 55 మెట్రో రైళ్ళను రద్దు చేయడమే కాకుండా ఎక్కడికక్కడ సుమారుగా 10 వేల మందిని అరెస్టు చేసి నిర్బంధించడం సమంజసం కాదని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో ముత్తెన్న, రాజన్న, అరవిందు, నిఖిల్, నజీర్ తదితరులు పాల్గొన్నారు.

# హిందూసేన దుర్గ మాతకు పుస్తె మట్టెలు వితరణ



సదాశివనగర్, బతుకమ్మ : దేవిశరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నిర్వహించే అమ్మవారి ఉత్సవాలకు హిందూ సేన దుర్గమాతకు పుస్తెమట్టెలను అందజేశారు. ఆదివారం కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం భూంపల్లి గ్రామంలోని హిందూ సేన యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్టాపించిన దుర్గామాతను.పిఎసిఎస్ పద్మాజీ వాడి సొసైటీ డైరెక్టర్ రుస్తుం మౌనిక నవీన్ రావు పుస్తె మట్టెలను అందించారు. ఈ కార్యక్రమంలో హిందూ యువజన సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఢిల్లీలో ఇండియా కూటమి మహాధర్నా

### ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి



నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణ, ఓటు హక్కుల సంరక్షణ ను రద్దు చేయాలని, సీఈసీ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలనే డిమాండ్ తో ఇండియా కూటమి ఆధ్వర్యంలో ఢిల్లీలో నిర్వహించనున్న మహాధర్నాకు నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా.ఆర్. భూపతి రెడ్డి ఢిల్లీకి బయలుదేరారు. ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో అక్రమాలు జరుగుతున్నాయని ఆరోపిస్తూ,ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతను కాపాడాలని, కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఇండియా కూటమి ఈ మహాధర్నాకు పిలుపునిచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు రాష్ట్ర మంత్రులు, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఇండియా కూటమి నాయకులు పాలొనున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడంతో పాటు ప్రతి పౌరుడి ఓటు హక్కును కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు అత్యంత విలువైన హక్కు అని, ఆ హక్కుకు ఎలాంటి భంగం కలగకుండా చూడాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

## నిరుపేద కుటుంబానికి మానాల ట్రస్ట్ అండ..



కమ్మర్‌పల్లి,బతుకమ్మ :మండలంలోని ఉప్లూర్ గ్రామానికి చెందిన తోడేటి శాంత కుటుంబానికి మానాల ట్రస్ట్ అండగా నిలిచింది. తోడేటి శాంతకు చెందిన ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం మానాల ట్రస్ట్ ఆధ్వర్యంలో 50 సిమెంట్ బస్తాలను ఆదివారం రోజున అందజేశారు. సహాయం అందించిన మాజీ డీసీసీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డికి శాంత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కమ్మర్‌పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోనగిరి భాస్కర్, జిల్లా నాయకులు తిప్పిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ రమేష్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు నరేష్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## కొలువుదీరిన దుర్గామాతలు..

### -అంగరంగ వైభవంగా ఉత్సవమూర్తులకు స్వాగతం

ఇందల్వాయి బతుకమ్మ :ఇందల్వాయి మండలంలోని వివిధ గ్రామాలలో దుర్గామాత విగ్రహాలను ప్రతిష్టించారు, ఆదివారం దుర్గామాత విగ్రహాలను మంగళహారతులతో డప్పు వాయిద్యాలతో ఊరేగిస్తూ అమ్మవారిని గ్రామంలోని ప్రధాన కూడళ్లలో ప్రతిష్టించారు, ఈ సందర్భంగా అమ్మవారికి ఇష్టమైన కుంకుమ అర్చన, తదితర కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు, మండలంలోని ఇందల్వాయి గ్రామం తో పాటు గన్నారం, ఎల్లారెడ్డిపల్లి, నల్లవెల్లి, సిర్నాపల్లి, చంద్రన్ పల్లీ, మల్లాపూర్, లోలం, తదితర గ్రామాలలో దుర్గామాత విగ్రహాలను ప్రత్యేక ఆకర్షణ తో ఊరేగించారు అనంతరం అమ్మవారికి ప్రత్యేక మొక్కులు సమర్పించుకున్నారు, గ్రామంలోని ఆడపడుచులు అమ్మవారికి మంగళహారతులతో అంగ రంగ వైభవంగా స్వాగతం పలికారు, ఆయా గ్రామాల్లో నూతనంగా ఎన్నికైన సర్పంచ్లతోపాటు గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు ప్రత్యేక పూజలను నిర్వహించారు, నేటి నుండి తొమ్మిది రోజులపాటు అమ్మవారికి ప్రత్యేక పూజలు నవరాత్రి ఉత్సవాలను ఆయా గ్రామాల్లో దుర్గ మాత విగ్రహ కమిటీ సభ్యులు నిర్వహిస్తారు, ఈ కార్యక్రమంలో సర్పంచులు లోకల్, సుజాత శ్రీనివాస్, ఆరెటి రఘు, మటముల శేఖర్, కన్నె రాజేందర్, ఇందల్వాయి సింగల్ విండో చైర్మన్ గోవర్ధన్ రెడ్డి, నల్లవెల్లి సింగిల్ విండో చైర్మన్ నోముల శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ రమేష్, మారుతి నాయక్, హంసన్పల్లి రాజేందర్ రెడ్డి, చింతల కిషన్ తదితరులు పాల్గొన్నారు



## కొలువుదీరిన అమ్మ వారు



మోర్తాడ్, బతుకమ్మ:దేవీ నవరాత్రులను పురస్కరించుకొని ముదిరాజ్ యువసేన ఆధ్వర్యంలో దుర్గ దేవిని అంగరంగ వైభవంగా వాయిద్యాల ధ్వనులతో ఘనంగా ప్రతిష్టాపన చేశారు. భక్తులు భక్తిశ్రద్ధలతో అమ్మవారి మాల ధరించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు బొమ్మ శ్రీనివాస్, అరవింద్, రాజన్న, ప్రవీణ్ శర్మ తదితరులు పాల్గొన్నారు.





## ఆర్యవైశ్య పేద విద్యార్థులకు

# ఆర్థిక సాయం అందజేత...

నిజామాబాద్ సిటీ, బతుకమ్మ; నిజామాబాద్ జిల్లా శ్రీ వాసవి సేవా సమితి ట్రస్ట్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని అర్వపల్లి పురుషోత్తం గుప్తా కళ్యాణ మండపంలో ఆర్యవైశ్య సమాజానికి చెందిన పేద విద్యార్థులకు ఆర్థిక సాయం (స్కాలర్షిప్లు) అందజేసే కార్యక్రమాలు నిర్వహించారు.సమాజంలోని ప్రతిభావంతులైన, ఆర్థికంగా వెనుకబడిన ఆర్యవైశ్య విద్యార్థులు తమ ఉన్నత చదువులను మధ్యలోనే ఆపేయకుండా, వారికి అండగా నిలవడమే ఈ సేవా సంస్థల ముఖ్య ఉద్దేశం వ్యవస్థాపక అధ్యక్షుడు అర్వపల్లి పురుషోత్తం గుప్తా తెలిపారు.పదిమంది దాతలతో ఈ యొక్క ట్రస్టు ఏర్పాటయిందని, కోటి రూపాయల నిధిని ఫిక్స్ డిపాజిట్ చేశామని దీనిపై వచ్చే వడ్డీతో తమ కులంలో ఉన్న పేద విద్యార్థులకు ఉన్నత చదువులకై విద్యార్థులు ఎంచుకున్న కోర్సులను పూర్తి చేసే వరకు నాలుగేళ్ల పాటు అందిస్తున్నామని ఈ విధంగా వారికి సహాయం అందించుతున్నట్లు వ్యవస్థాపక అధ్యక్షుడు అర్వపల్లి పురుషోత్తం గుప్తా తెలిపారు.ఇప్పటివరకు దాదాపు 100 మంది పైగా పేద విద్యార్థులకు ఉన్నత విద్యా కై ఆర్థిక సహాయం అందించినట్లు తెలిపారు.
ఇలా ప్రతి ఏటా పేద విద్యార్థులను ఈ జాబితాలో చేస్తున్నామని అన్నారు.ఒకవైపు ప్రభుత్వం నుండి అందే రిజర్వేషన్లు, సబ్సిడీలు లేకపోవడంతో తమ కులం ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా వెనుకబడిపోతుందని మరోవైపు తాము చేసుకునే చిన్న చిన్న వ్యాపారాలు సహితం నడవడం లేదని ఇందుకు గల కారణం పెద్ద పెద్ద కార్పొరేట్ సంస్థలు తమ వ్యాపారాలను విస్తరిస్తూ పోతున్నాయని తద్వారా తమ వ్యాపారాలు నడవక ఎంతోమంది వ్యాపారాలు రోడ్డున పడ్డ పరిస్థితి ఏర్పడ్డదని ఇది భవిష్యత్తులో ఇంకా తీవ్ర రూపం దాల్చే అవకాశాలు ఉన్నాయనిఆవేదన వ్యక్తం చేశారు.
ఈ కార్యక్రమంలో పాల్గొన్న అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా మాట్లాడుతూ...శ్రీ వాసవి సేవా సమితి ట్రస్ట్ ద్వారా ఆర్యవైశ్య పేద విద్యార్థుల ఉన్నత చదువులకై చేస్తున్న సేవలను గురించి కొనియాడారు.తాను సైతం తనవంతుగా ఆర్థిక సహాయాన్ని అందజేసినట్లు తెలిపారు.
ఈ కార్యక్రమంలో కాలభైరవ శ్రీనివాస్, లాబీ శెట్టి నారాయణ, పాలది లక్ష్మీకాంతం, కస్పా సంపత్, పాల్దే రాజేశ్వర్,డా, ముక్క ప్రతాప్, డా, పవన్ న్యూరో,డా,వినోద్ కుమార్, పాల్దే రాజేశ్వర్ లు పాల్గొన్నారు.

## శీతాకాలంలో వీరికి శ్వాసకోశ సమస్యల ముప్పు ఎక్కువ..

# టీకా తీసుకోవాలంటున్న వైద్యులు..

వెబ్ డెస్క్, బతుకమ్మ : అక్టోబర్ నెల వచ్చిందంటే శీతాకాలంలో వ్యాపించే ఫ్లూ వంటి శ్వాసకోశ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన సమయం. ఈ వ్యాధుల నుంచి తీవ్రమైన అనారోగ్య ముప్పును తగ్గించుకోవడానికి టీకాలు తీసుకోవడం ముఖ్యమని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. ముఖ్యంగా వృద్ధులు, పిల్లలు, గర్భిణులు, ఉబ్బసం, మధుమేహం, గుండె జబ్బులు ఉన్నవారు, రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్నవారికి ఫ్లూ సోకితే సమస్యలు తీవ్రమయ్యే అవకాశం ఉంటుంది. సాధారణంగా ఆరు నెలల వయసు నుంచి ఫ్లూ టీకా తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. అయితే టీకా తీసుకున్నంత మాత్రాన వ్యాధి పూర్తిగా రాకుండా ఉంటుందని హామీ లేదు. కానీ ఆసుపత్రిలో చేరాల్సిన పరిస్థితులు, తీవ్రమైన అనారోగ్యం, మరణ ముప్పును తగ్గించడంలో ఇవి సహాయపడతాయి.

**కోవిడ్ టీకాలు కూడా ముఖ్యమే..**
ఫ్లూ టీకాలతోపాటు కోవిడ్ టీకాలపై కూడా వైద్య నిపుణులు దృష్టి సారించాలని చెబుతున్నారు. గతంలో మాదిరిగా అందరికీ ఒకే విధమైన సిఫార్సులు లేకపోయినా, వృద్ధులు, ఇతర ఆరోగ్య సమస్యలతో బాధపడేవారికి కోవిడ్ టీకా ముఖ్యమని వైద్య సంఘాలు పేర్కొంటున్నాయి. కొన్ని వైద్య సంఘాలు పెద్దలందరూ టీకా తీసుకోవాలని సూచిస్తున్నాయి. పిల్లల్లో ఆరు నెలల నుంచి రెండేళ్లలోపు వారికి, అలాగే అధిక ముప్పు ఉన్న కాస్త వయస్సు పైబడిన పిల్లలకు టీకా ఇవ్వాలని అమెరికా పీడియాట్రిక్స్ నిపుణులు సిఫార్సు చేస్తున్నారు. గర్భిణులు కూడా వైద్యుల సలహాతో టీకా తీసుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు. గర్భధారణ సమయంలో కోవిడ్ టీకా తీసుకోవడం వల్ల గర్భస్రావం లేదా ఇతర సమస్యలు పెరుగుతాయని ఆధారాలు లేవని వారు పేర్కొంటున్నారు.

**టీకా తీసుకున్నాక ఇవి సాధారణమే..**
ఫ్లూ, కోవిడ్ టీకాలు తీసుకున్న తర్వాత సాధారణంగా ఇంజెక్షన్ ఇచ్చిన చోట నొప్పి, అలసట, తలనొప్పి, కండరాల నొప్పులు, స్వల్ప జ్వరం వంటి దుష్ప్రభావాలు కనిపించే అవకాశం ఉంటుంది. ఇవి సాధారణంగా తాత్కాలికంగానే ఉంటాయి. కొత్తగా అందుబాటులోకి వచ్చిన ఎంఆర్ఎన్ఏ సాంకేతికతతో తయారైన మోడెర్నా ఫ్లూ టీకా ఎంఫ్లూసివాను 50 ఏళ్లు పైబడినవారికి వినియోగించేందుకు అమెరికా ఆహార, ఔషధ నియంత్రణ సంస్థ అనుమతించింది. ఒక అధ్యయనం ప్రకారం, 50 నుంచి 64 ఏళ్ల వయసువారిలో సాధారణ ఫ్లూ టీకాతో పోలిస్తే ఇది లక్షణాలతో కూడిన ఫ్లూ వ్యాధిని నివారించడంలో 27 శాతం ఎక్కువ ప్రభావవంతంగా ఉన్నట్లు తేలింది. అయితే ఈ కొత్త టీకా తీసుకున్నవారిలో సాధారణ ఫ్లూ టీకాతో పోలిస్తే దుష్ప్రభావాలు కొంత ఎక్కువగా కనిపించినట్లు వెల్లడైంది.

**అక్టోబర్ అనుకూలం..**
ఫ్లూ టీకా తీసుకోవడానికి అక్టోబర్ అనుకూలమైన సమయమని నిపుణులు సూచిస్తున్నారు. టీకా తీసుకున్న తర్వాత రక్షణ ఏర్పడడానికి సుమారు రెండు వారాలు పడుతుంది. అయితే ఆ తర్వాత కూడా శీతాకాలంలో టీకాలు అందుబాటులో ఉంటాయి. మరోవైపు శిశువులు, వృద్ధుల్లో తీవ్రమైన సమస్యలకు కారణమయ్యే ఆర్ఎస్‌వీ వైరస్ నుంచి రక్షణ పొందడం కూడా ముఖ్యం. 75 ఏళ్లు పైబడినవారు, 50 నుంచి 74 ఏళ్ల మధ్య వయసులో అధిక ముప్పు ఉన్నవారు, రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్న కొందరు వ్యక్తులు ఈ టీకా తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. గర్భధారణ చివరి దశలో టీకా తీసుకోవడం ద్వారా పుట్టబోయే శిశువుకు కూడా రక్షణ కల్పించవచ్చని చెబుతున్నారు. అయితే వయసు, ఆరోగ్య పరిస్థితి, గతంలో తీసుకున్న టీకాలను బట్టి సరైన నిర్ణయం తీసుకోవడానికి వైద్యులను సంప్రదించాలని సూచిస్తున్నారు.

